క్లుప్తంగా

గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

చింతకొమ్మదిన్నె : కొత్తపేట–బుగ్గలేటిపల్లి సరిహద్దుల్లోని గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ముద్దలను ఏర్పాటు చేసి ఆభరణాలను, పట్టు వస్త్రాలను కానుకలుగా సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ పార్వతమ్మగారి విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో బంధుమిత్రులతో విందుభోజనాలు చేశారు. ఆలయ సమీపంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తాడిపత్రి సర్వీసులకు గిఫ్టు స్కీమ్

జమ్మలమడుగు : తాడిపత్రి–జమ్మలమడుగు రూట్లో తిరిగే ఆర్టీసీ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ పి.వి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక డిపో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు–తాడిపత్రి రహదారిలో జమ్మలమడుగు డిపో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు దిగిపోయేటప్పుడు టిక్కెట్ వెనుకాల వారి పేర్లు, ఫోన్ నంబర్ రాసి బస్సులో ఉన్న గిఫ్ట్ బాక్స్‌లో వేయాలని సూచించారు. ఇలా ప్రయాణికుల నుంచి తీసుకున్న టిక్కెట్‌లను ప్రతినెల రెండవ శుక్రవారం , నాలుగవ శుక్రవారం డ్రా తీసి ప్రయాణికులకు మూడు బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంబటూరులో నాకాబందీ



గడ్డి వాముల్లో సోదాలు చేస్తున్న ఎస్‌ఐ, పోలీస్ సిబ్బంది

కమలాపురం : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన సంబటూరులో ఆదివారం తెల్లవారుజామున ఎస్‌ఐ చిన్నపెద్దయ్య నాకాబందీ నిర్వహించారు. ఇరువర్గాలకు సంబంధించిన ఇళ్లల్లో, పొలం కలాల్లో, గడ్డి వాముల్లో తనిఖీలు చేశారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి ఫ్యాక్షన్ వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. మీరు తీసుకునే నిర్ణయంపై మీ కుటుంబం పరిస్థితులు ఆధారపడి ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళల పాదయాత్ర



లింగాల నుంచి అంబకపల్లెకు పాదయాత్రగా వెళ్తున్న మహిళలు

లింగాల : స్థానిక మహిళలు రావాలి జగన్.. కావాలి జగన్ అనే నినాదాలతో ఆదివారం సాయంత్రం లింగాల నుంచి అంబకపల్లె ఆవులస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్ అధికారంలోకి రావాలని ఆవుల స్వామికి పూజలు నిర్వహించారు.

తప్పుడు ఆరోపణలు తగదు

కడప రూరల్ : పద్మశాలీయ సేవా సంఘంపై కొంత మంది తప్పుడు ఆరోపణలు చేయడం తగదని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అవ్వారు వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడు అవ్వారు సుబ్బరాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలీయుల సంక్షేమం కోసం 1998లో పద్మశాలీయ సేవా సంఘం ఏర్పాటు చేశామన్నారు. ఈ సంఘంలో 208 మంది సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. విరాళాల ద్వారా సేకరించిన నిధులతో కడప నగరంలో 30 సెంట్ల స్థలం కొనుగోలు చేసి అందులో ఒక కళ్యాణ మండపం నిర్మించామన్నారు. ఈ కళ్యాణ మండపం ద్వారా వచ్చే డబ్బును పద్మశాలీయుల వర్గానికి చెందిన ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు, సంఘం వార్షికోత్సవాలు, వన భోజనాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అయితే కొంతమంది సంఘాన్ని అప్రతిష్టపాలు చేసేలా తప్పుడు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. వారి సందేహాలను నివృత్తి చేయడం కోసం సెప్టెంబర్ 24వ తేదీన నిర్వహించే సంఘం సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జానపాటి బాలయానాదయ్య, ఉపాధ్యక్షులు ఎస్‌సీ వెంకటసుబ్బయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పులివెందుల రూరల్, టౌన్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 39వ జన్మదిన వేడుకల సందర్భంగా పులివెందుల పట్టణంతోపాటు అన్ని మండలాలలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో 4వ వార్డు కౌన్సిలర్ కిశోర్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే 80 మంది వికలాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. పట్టణంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఇద్దరు మహిళలకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ కోడి రమణలు రూ.50వేలు విరాళంగా అందజేశారు.

మార్కెట్‌యార్డులో :
మార్కెట్‌యార్డులో మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. మార్కెట్‌యార్డు సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులకు రూ.50వేలను ఆలయ నిర్వాహకులకు మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప అందజేశారు. అలాగే పాత బస్టాండు సమీపంలోని జగనన్న మహిళా మార్ట్ వద్ద దూదేకుల సంఘం అధ్యక్షుడు ఫక్రుద్దీన్, రాష్ట్ర అధ్యక్షుడు రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలు కట్‌చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైఎస్సార్‌సీపీ నాయకులు సూర్యనారాయణ, కోళ్ల భాస్కర్ పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అలాగే మారుతి హాల్ రోడ్డులో శిరిడీ సాయి ఫర్నీచర్ దుకాణం వద్ద గంగుల వీరాంజనేయులు ఆధ్వర్యంలో, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మయ్య ముద్దనూరు రోడ్డులోని గాంధీ సర్కిల్ వద్ద ఎంపీపీ శ్రీకాంత్‌లు వేడుకలను నిర్వహించారు. అలాగే నాయకులు దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నగరిగుట్ట ప్రాంతంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే నల్లపురెడ్డిపల్లెలో వైసీపీ నాయకులు అజ్జుగుట్టు భాస్కర్‌రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, డిష్ వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘ డైరెక్టర్ నారాయణస్వామి, దేవాలయాల మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, పుష్పనాథరెడ్డి, చంద్రమౌళి, సర్పంచ్ పవన్‌చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజబాబు, దిలీప్‌కుమార్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు సిద్దయ్య, కృష్ణమూర్తి, బ్యాటరీల ప్రసాద్, సంపత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో
జమ్మలమడుగు : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి చేతుల మీదుగా వంద మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్ సింగరయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరెడ్డి, హృషికేశవరెడ్డి, రామకృష్ణ, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రఫిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లోని ఆటో స్టాండ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, యోసోబ్ తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని రాజా ఫౌండేషన్‌లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి యర్రబోలు శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ఫౌండేషన్‌లోని చిన్నారుల మధ్య వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి సర్పంచ్‌లు చిన్నయ్యరెడ్డి, నారాయణ, నాయకులు రాఘవరెడ్డి, వేణు, వెంపలాకు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో.
లింగాల : మండలంలోని లింగాల, అంబకపల్లె తదితర గ్రామాల్లో వైసీపీ నాయకులు ఎంపీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీపీ రమాదేవి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పంపిణీ చేశారు. మండల వైసీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, లింగాల సర్పంచ్ దస్తగిరమ్మ, అంబకపల్లె సర్పంచ్ నాగభూషణరెడ్డి, తాతిరెడ్డిపల్లె సర్పంచ్ మల్లికేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథ్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
మండలంలోని అంబకపల్లెలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. అనంతపురంకు చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి బృందం సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 8 మందికి గుండె సంబంధిత సమస్యలుండటంతో వారిని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు బాబురెడ్డి, వెంగల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథ్‌రెడ్డి, తేజేశ్వర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో
వీరపునాయునిపల్లె : స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వీరపునాయునిపల్లె, ఉరుటూరు ఎంపీటీసీలు రాఘవయాదవ్, వెంకటరామిరెడ్డి, ఉరుటూరు ఉప సర్పంచు చంద్ర ఓబుల్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, రవి, రామాంజనేయరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో
సింహాద్రిపురం : మండలంలో ఎంపీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ సోషల్ మీడియా నీలవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైసీపీ కార్యకర్త శివ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని పాఠశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే లోమడ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, బీఎస్ బ్రహ్మానందరెడ్డి, ప్రసాద్ రెడ్డి, పులివెందుల మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, ఎంపీటీసీ రాజబాబు, బాబురెడ్డి, రఘునాథరెడ్డి, హరినాథ రెడ్డి, హైటెక్ రవి, కరుణాకర్‌రెడ్డి, పవన్ చంద్రారెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామమోహన్, కృష్ణారెడ్డి, మధు, బషీర్, చెన్నకేశవరెడ్డి, మహమ్మద్, శంకర్‌రెడ్డి, సురేష్, కుమార్, విజయ్, ఖాదర్ వలి, ముజుబుర్, షబ్బీర్ గోవర్ధన్ రెడ్డి, చంద్రహాసరెడ్డి, లోకేశ్వర్, శివరాజ్, మణికంఠ, శేఖర్, వెంకటపతి, మదూరు శివ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వేంపల్లెలో
వేంపల్లె : ఎంపీ జన్మదిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో 39 కేజీల భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పులివెందుల ఏరియా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సహాయ కన్వీనర్ రాజ్‌కుమార్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలుకేక్ కట్ చేశారు. క్రిస్టియన్ కాలనీలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ స్టీఫెన్ పాల్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఉత్తమారెడ్డి, వీరశేఖరరెడ్డి, దేవ, శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వేంపల్లెలోని మదర్ థెరెస్సా అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



వేంపల్లెలో కేక్ కట్‌చేస్తున్న జడ్పీటీసీ తదితరులు



లింగాలలో కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ రమాదేవి, వైసీపీ నాయకులు

అలాగే వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ గ్రామాల్లో యూత్ కొండయ్య, కావలి, కృష్ణ తేజ, పుల్లయ్య, దర్బార్ ఆధ్వర్యంలో కేకులు కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంజి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు.

తొండూరులో
తొండూరు : స్థానిక బీసీ హాస్టల్‌లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ హాస్టల్‌కు ఆర్ఓ వాటర్ ప్లాంటు, డైనింగ్ హాల్, హాస్టల్ సదుపాయాలు కావాలని నాయకుల దృష్టికి తెచ్చారు. మీ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి, వైసీపీ నాయకులు రామాంజులరెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రకాష్‌రావు, శివశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాలనరసింహారెడ్డి, లక్ష్మిరెడ్డి, రాఘవరెడ్డి, భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గురుమోహన్‌రెడ్డి, శంకర్, అశ్విని కుమార్, బంగారు మునెయ్య, రమేష్, పురుషోత్తంరెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వరరెడ్డి, షఫీ, హాస్టల్ వార్డన్ ఫరూఖ్, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో
ముద్దనూరు : ఎంపీ జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలో ఏసు కరుణాల మానసిక అనాథాశ్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజుల శివ శంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, వీరారెడ్డి, నాగమునాయుడు, వెంకటరెడ్డి, రామాంజనేయరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మునెయ్య, జాకోబ్, సూర్యముని రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో
కమలాపురం : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏపీపీఎస్‌సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రసాద్‌రెడ్డి రక్తదానం చేసి పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. దీంతో 63 మంది రక్తదానం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జీఎన్ భాస్కర్‌రెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహమ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, అల్లె రాజారెడ్డి, సుధా కొండారెడ్డి, గండి భాస్కర్, ఆర్‌వీఎస్ఆర్, పీవీ కృష్ణారెడ్డి, మస్తానయ్య, నిఖిల్‌రెడ్డి, మునీంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, చెన్నకేశవరెడ్డి, రవి శంకర్‌రెడ్డి, పి.సుబ్బారెడ్డి, విజయేంద్రారెడ్డి, సుబ్బన్న, దాసరి సురేష్, మైనూరారెడ్డి, విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో
చక్రాయపేట : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, ఎంపీటీసీ సభ్యులు శాంతమ్మ, మోహన్‌రెడ్డి, సర్పంచ్ హర్షాద్, పార్టీ నేతలు జనార్ధనరెడ్డి, శంకర్ రెడ్డి, గంగయ్య, మల్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బయ్య,



పులివెందులలో ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందజేస్తున్న మార్కెట్‌యార్డ్ చైర్మన్ చిన్నప్ప



జమ్మలమడుగులో దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ముద్దనూరులో అనాథలకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



లింగాలలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కమలాపురంలో రక్తదానం చేస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి



చక్రాయపేట : అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి



తొండూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



సింహాద్రిపురంలో కేక్ కట్ చేస్తున్న నేతలు

ఘనంగా సీతారాముల కల్యాణం



పాల్గొన్న మహిళలు



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

లింగాల : మండలంలోని ఎగువపల్లెలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితులు కృష్ణప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. నెల్లూరు వారిచే కోలాటం , ఆర్కెస్ట్రా ఎంతగానో అలరింపజేశారు.

సుగుణాల పట్ల ప్రేరణ కల్పించేందుకే పర్వదినాలు

కడప కల్చరల్ : సుగుణాల పట్ల మనిషికి ప్రేరణ కల్పించేందుకే పర్వదినాలు ఉన్నాయని బ్రహ్మకుమారీ అక్కయ్యలు అన్నారు. ఆదివారం స్థానిక ఓం శాంతినగర్‌లోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయా విశ్వవిద్యాలయం కార్యాలయంలో రక్షాబంధన్, శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ ఇన్‌చార్జి రాజయోగిని బీకే లీలా దీది ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుని మనసుకు జ్ఞానం, శాంతి, ప్రేమ, సంతోషం, శక్తి కావాల్సి ఉందని, మానవతా విలువల ద్వారా వాటిని సాధించుకోవచ్చని తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్‌చార్జి, జిల్లా కో ఆర్డినేటర్ రాజయోగిని బీకే గీతా దీది రక్షాబంధన్ వెనుకగల ఆధ్యాత్మిక రహస్యాన్ని వివరించారు. కార్యక్రమానికి ఆర్టీసీ డీపీటీఓ గోపాల్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే పీడబ్ల్యుఐ వెంకటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ ఇన్‌చార్జి రాజయోగిని బీకే లీలాదీది

ఎన్‌సీటీఈ నిబంధనలు తప్పక పాటించాలి

కడప ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో జూనియర్ లెక్చరర్ల పోస్టుల విషయంలో ఎన్‌సీటీఈ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, జనరల్ సెక్రటరీ అంకాల కొండయ్య కోరారు. ఆదివారం జూమ్‌ద్వారా రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఎన్‌సీటీఈ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని రాజ్యాంగం స్పష్టం చేస్తోందన్నారు. కనుక కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్లస్ టు పాఠశాలల్లో 11, 12 తరగతులకు బోధించే వారికి జూనియర్ లెక్చరర్లతో సమానంగా వేతనాన్ని ఇస్తూ గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు.

జర్నలిస్టు జయాకర్ వైద్యానికి సహాయం చేస్తా

ప్రొద్దుటూరు : జర్నలిస్టు జయాకర్ వైద్యానికి తాను పూర్తి ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జయాకర్‌ను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు జయాకర్‌కు పెరాలసిస్ లక్షణాలు ఉన్నాయని తెలిపారు. విలువైన మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఎంత డబ్బు అయినా తాను చెల్లిస్తానని, అతను కోలుకునేందుకు వైద్యం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యం

జమ్మలమడుగు : ప్రజలను మూఢవిశ్వాసాలనుంచి చైతన్య వంతులను చేయడంతోపాటు సమాజంలో అందరూ సమానులే అన్న లక్ష్యంతో జనవిజ్ఞానవేదిక పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, జన విజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాలబయన్న అధ్యక్షతన 17వ జన విజ్ఞాన వేదిక మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన శాస్త్రవేత్తలు చంద్రయాన్–3 విజయవంతం చేసి మనదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలు మనవైపు చూసేవిధంగా చేశారన్నారు. దేశంలో సైన్సు మరింత అభివృద్ధి చెందుతుంటే కొంత మంది కులాల మతాలపేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ వారి అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. ప్రజలకు మూఢనమ్మకాలులేని సమాజం నిర్మించుకోవటానికి జనవిజ్ఞానవేదిక తమ ప్రదర్శనల ద్వారా కృషి చేస్తుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునేటందుకు మనమందరం కలిసికట్టుగా మొక్కలు నాటడంతోపాటు ప్లాస్టిక్‌ను నిశేధించుకుందాం అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా అధికారులు

కడప కల్చరల్ : ప్రభుత్వ అధికారులు ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సరిగా అందేలా చూసే బాధ్యతను తీసుకోవాలని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. స్థానిక ప్రముఖులు చౌడం సూరిబాబు ఆధ్వర్యంలో గ్రూప్–1లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన వంకం సాయి హర్షిత, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికైన మేరువ చందులతోపాటు పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్‌ను సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సత్కార సభలో ఉపముఖ్యమంత్రి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చినపుడే చదువుకు, అధికారానికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకున్నారంటే తల్లిదండ్రుల పాత్ర అమోఘమైనదన్నారు. ఇష్టపడి, కష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సత్కార గ్రహీతలు వంకం సాయి హర్షిత, మేరువ చందు మాట్లాడుతూ తాము ఈ స్థాయికి చేరుకునేందుకు తల్లిదండ్రులు, గురువులు, మిత్రుల సహకారం వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. బాలకృష్ణ యాదవ్, డాక్టర్ ప్రత్యూష పట్టెం, నీటిపారుదల శాఖ ఇంజినీరు రామమునెయ్య, కార్పొరేటర్ మోతుకూరు సుజాత, తొగటవీర క్షత్రియ ఉద్యోగులు, ప్రముఖులు ఈడెం లక్ష్మీనారాయణ, పాలెం రాజగోపాల్, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఉమ్మడిశెట్టి జనార్దన్ బాబు , చౌడం నాగార్జున, చౌడం వెంకటనారాయణ ,పల్లా వెంకటేశ్వర్లు , ఉమ్మడిశెట్టి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 టాపర్లను సత్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

ఆహ్లాదం.. ఆనందం

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కడప నగరంలోని 45వ డివిజన్ ఊటుకూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ పార్కు ప్రజలకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందిస్తోంది. ఇక్కడి వ్యాయామ పరికరాలు, మ్యూజికల్ సిస్టం, సేద తీరేందుకు ఏర్పాటు చేసిన బల్లలు సందర్శకులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉన్నాయి. పార్క్ మధ్యలో ఏర్పాటు చేసి వాటర్ ఫౌంటెన్ ప్రత్యేక ఆకర్షణగా ఉంది.



పచ్చదనంతో కళకళలాడుతున్న పార్కు



సందర్శకులకు కనువిందు చేస్తున్న వాటర్ ఫౌంటేన్



పార్కులో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల ఆటల పరికరాలు

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

కడప వైఎస్ఆర్ సర్కిల్ : క్రీడలతోనే ప్రజలకు మానసిక ఉల్లాసం కలుగుతుందని కడప డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నగరంలో పోస్టల్ సిబ్బంది 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా ప్రజలకు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం వేళల్లో వ్యాయామం తప్పని సరిగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ గణేష్, గోపాల కృష్ణ, రవికాంత్, రహమతుల్లా ఖాన్ పీఎల్ఐ డెవలప్‌మెంట్ మేనేజర్ మునాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.